

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 4 జనవరి 2025    5 పేజీలు




### బీసీలంటే కాంగ్రెస్,

# బీజేపీలకు ఎందుకు చులకన

- బీసీ మహాసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సవాలును స్వీకరిస్తున్నాను
- 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- కామారెడ్డి డిక్లరేషన్ ను యధాతథంగా అమలు చేయాలి
- బీసీ మహాసభకు అపూర్వ స్పందన... హాజరైన వేలాది మంది ప్రజలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీల హక్కులను కాలరాస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బీసీలంటే రెండు జాతీయ పార్టీలకు ఎందుకు చులకన అని నిలదీశారు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచీ బీసీలకు తీరని అన్యాయం చేస్తున్న ఆ రెండు (మిగతా 2లో)





### సంచలనంగా మారిన ముగ్గురు విద్యార్థినుల

# మిస్సింగ్ కథ సుఖాంతం

**- ముగ్గురు పిల్లలు సురక్షితం..**

**సూర్య - నవీపేట్**

నిజామాబాద్ జిల్లాలో ముగ్గురు పదోతరగతి విద్యార్థినులు అదృశ్యమైన సంఘటన కలకలం రేపగా చివరికి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఒక రోజులోనే పట్టుకున్నారు. ముగ్గురు పదో తరగతి విద్యార్థినిలు పాఠశాలకు అని చెప్పి ఇంటి నుండి బయలుదేరి గురువారం ఉదయం బస్సు ఎక్కి నిజామాబాద్ వెళ్లి నిజామాబాద్ నుండి బోధన్ వెళ్లి బోధన్ నుండి నిజామాబాద్ వచ్చి నిజామాబాద్ నుండి కామారెడ్డి వెళ్లి కామారెడ్డి నుండి నిజామాబాద్ వచ్చి నిజామాబాద్ నుండి రాత్రి 9 గంటలకు నవీపేట్ బస్టాండ్ కు ముగ్గురు వచ్చి కరీంనగర్ వెళ్దామనుకొనిన తర్వాత శిరీష నేను ఇంటికి వెళ్తానని ఇంటికి వెళ్లగా ఇంటి దగ్గర ఎవరూ లేకపోవడంతో తిరిగి బస్టాండ్‌కు వచ్చి చూడగా ఇద్దరు కనిపించకపోవడంతో శిరీష కూడా నిజామాబాద్ వెళ్లడం జరిగింది. నిజామాబాద్ బస్టాండ్‌లో వారు కనిపించకపోవడంతో శిరీష అక్కడే ఉండిపోవడంతో శుక్రవారం ఉదయం 3 గంటలకే పోలీసులు శిరీషను పట్టుకొని నవీపేట్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. సీసీ కెమెరాలు (మిగతా 2లో)



### పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

# విత్తన షాపు తనిఖీ

**సూర్య- బిక్కనూర్**

2లో



నకిలీ మొక్కజొన్న విత్తనాలతో చిత్తైనా రైతన్న

- మండలంలో మొలకెత్తని మొక్కజొన్న -డీలర్‌ను ప్రశ్నిస్తే రైతులపై దురుసు సమాధానం

సూర్య- బిక్కనూర్

నకిలీ మొక్కజొన్న విత్తనాలతో రైతులు మోసపోయిన ఘటన మండలంలోని తిప్పాపూర్ లో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతులు గత నవంబర్ నెలలో సిరి రైడర్ కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలను ఆ సంస్థ డీలర్ వద్ద కొనుగోలు చేశారు. మొక్కజొన్న పంట వేసి నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు మొలక ఎత్తకపోవడంతో రైతులు ఆందోళన చెంది సంబంధిత డీలర్ కు ఫోన్ చేస్తే దురుసుగా మాట్లాడుతూ ఏమి చేసుకుంటారో చేసుకోండి అని డీలర్ శ్రీనివాస్ సమాధానం చెబుతున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 15 ఎకరాలలో లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి నకిలీ విత్తనాల వల్ల డబ్బులతో పాటు పంటకాలం నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత విత్తనాలు విక్రయించిన డీలర్ పై మరియు సంస్థ పై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

40 వేలు నష్టపోయా

- రైతు నర్సారెడ్డి

తాను నవంబర్ నెలలో మొక్కజొన్న పంట కోసం డీలర్ వద్ద మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేశానని విత్తనాలతో సహా దున్నకాలకు సుమారు 40 వేల రూపాయలు నష్టపోయాయని, వ్యవసాయ అధికారులు సంబంధిత డీలర్ వద్ద తమకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నాలుగు ఎకరాలలో పంట వేస్తే పూర్తిగా నష్టపోయా

- రైతు భాస్కర్ రెడ్డి

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన రైతు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ మొక్కజొన్న విత్తనాల వల్ల తాను తీవ్రంగా నష్టపోయానని, మొక్కజొన్న పంట నెల గడచిన మొలకెత్తకపోవడంతో సుమారు 50 వేలు నష్టపోయి ప్రస్తుతం వరి పంట కోసం మొక్కజొన్న వేసిన పంటను దున్నానని, అప్పులు చేసి విత్తనాలను కొనుగోలు చేస్తే నకిలీ విత్తనాలు అంటగట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

సూర్య ఎఫెక్ట్




### కొత్త సంవత్సరం సందర్బంగా

# సమీక్ష సమావేశం నిర్వహించిన ఇంచార్జీ పోలీస్ కమీషనర్




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పోలీస్ కార్యాలయంలో కమీషనరేటు పరిధిలోని నేరాల నియంత్రణ కొరకు సంబంధిత ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.హెచ్.ఓలు, ఎస్.ఐలతో " శుక్రవారం సమీక్ష సమావేశం " నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి.హెచ్. సింధూ శర్మ, ఐ.పి.యస్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా నేడు పోలీస్ (మిగతా 2లో)

### కొడంగల్ ఇచ్చిన నిధుల్లో 25% తెచ్చిన కాంగ్రెస్ నాయకులకు

# బహిరంగంగా సన్మానం చేస్తా

**- కాంగ్రెస్ నాయకుల అవాస్తవ ప్రచారానికి దీటైన రీతిలో స్పందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ ఇందూర్ జిల్లా పార్టీ కార్యాలయంలో సావిత్రి బాయ్ పులే 194వ జయంతి సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు.. ఇందూర్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా, నగరంలో ఆగిపోయిన పనులను ప్రారంభించే దిశగా, పెండింగ్ లో ఉన్న నిధుల మంజూరుకై నిరంతరం ప్రభుత్వంతో మాట్లాడుతు సంబంధిత మంత్రులకు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందని అలాగే నియోజకవర్గం అభివృద్ధిపై ఎప్పటికప్పుడు ఇక్కడ జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి డివిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలియజేసారు.నియోజకవర్గానికి రావలిసిన TUFIDC ఫండ్ 60 కోట్లు గత ప్రభుత్వం హయాంలో డివిజన్‌కి కోటి రూపాయల చొప్పున మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటిని నిలిపేసి అభివృద్ధికి అడ్డుగా నిలిచింది వాస్తవం అని అన్నారు.తను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి పెండింగ్ లో ఉన్న TUFIDC ఫండ్ 60 కోట్ల (మిగతా 2లో)



# హత్య చేసిన నిందితునికి జీవిత ఖైదు 3వేల రూపాయల జరిమానా

## - జిల్లా ఎస్పీ సింధు శర్మ వెల్లడి



**సూర్య కామారెడ్డి**

అదనపు వరకట్నం కోసం హత్య చేసిన నిందితునికి జీవిత ఖైదీ మూడు వేల రూపాయలు జరిమానాగా జిల్లా జడ్జి వరప్రసాద్ తీర్పునివ్వడం జరిగిందని సింధు శర్మ తెలిపారు. గత సంవత్సరం 2021 ఫిబ్రవరి 28 నాడు ఫిర్యాదు మేరకు మలావత్ భాస్కర్ తండ్రి ఆర్య ( 32) రాఘవపల్లి తండా కు చెందిన తన చెల్లెలు అయిన విజయ 28 సంవత్సరాలు సురాయిపల్లి తండాకు చెందిన రమావత్ రమేష్ తో వివాహంచేశారు.తర్వాత తన భార్యను ( మృతు రాలు ) డబ్బులు తీసుకురామని పలుసార్లు వేధించడం జరిగిందని మృతురాలు వేధింపు భరించలేక తల్లి గారి ఇంటికి వెళ్లగా 2021 ఫిబ్రవరి 27 నాడు లింగంపేటలో పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడి తిరిగి అత్తగా రింటికి పంపడం జరిగింది.తిరిగి ఇంటికి వెళ్లిపోయిన తర్వాత అదే రోజు సాయంత్రం వారు ఆరు గంటల సమయంలో నిందితుడు రమేష్ తన భార్య విజయం లింగంపేట బస్టాండ్ సీసీ రోడ్డు వద్ద తీసుకెళ్లి గొడవ పెట్టుకుని ఆమెని ఇష్టం వచ్చినట్లు కొట్టి తలను సిసి రోడ్డు కేసి కొట్టగా ఆమె తలకు బలమైన గాయం కాగా అప్పుడు అక్కడ ఉన్న వాళ్ళు చూసి మృతురాలికి చికిత్స గురించి లింగంపేట ఆసుపత్రి,, అనంతరం కామారెడ్డి ఆసుపత్రికి, తరలించారు. hకామారెడ్డి లో కూడామృతురాలు పరిస్థితి సీరి యస్ గా ఉందని చెప్పగా నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 2021 ఫిబ్రవరి 28 ఉదయము విజయ ఎనిమిది గంటలకు మరణించినట్లు తెలిపారు.విజయను కొట్టి హత్య చేశారని ఫిర్యాదు మేరకు లింగంపేట పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది పరిశోధనలో భాగంగా మృతురాలు ఇంటి పక్కన మరియు కుటుంబ సభ్యుల గ్రామస్తులను విచారించి నేరస్తుడిగా రమావత్ రమేష్ వయసు 30 సంవత్సరాలు అరెస్టు చేయడం జరిగింది ఈ విషయమై నేరస్తుపై కోటి యందు అభియోగపత్రంవేయడం జరిగింది మిత్రుడు అయిన రుమామరమేష్ (30) వ్యవసాయం పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నిందితుడు మద్యానికి బానిసరి భార్య విజయతో గొడవపడి శారీరకంగా మానసికంగా అదనపు కట్నం గురించి వేధించి చివరికి అత్త చేయడం జరిగింది ఈ విషయంపై నేరస్తునిపై కోర్టు యందు అభయోగ పత్రం వేయడం జరిగింది.కే సులో సాక్షలను విచారించి సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగిందని గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి హెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్ నిందితునికి జీవిత ఖైదు తో పాటు 3000 రూపాయల జరిమానా విధిస్తూ మంగళవారం రోజునతీర్పు ఇవ్వడం జరిగింది..ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి ఎల్లారెడ్డి సిఐ రాజశేఖర్,ఎస్ఐ శ్రీకాంత్, ప్రస్తుత పోలీసులు తరపున వాదనలు వినిపించి పీపీ n.రాజగోపాల్ గౌడ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత సిఐ రవీంద్ర నాయక్ ప్రస్తుత సి ఐ రవీంద్ర నాయక్,ప్రస్తుత ఎస్సై సుధాకర్ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై టీ మురళి కోర్టు కానిస్టేబుల్ సాయిలు ను జిల్లా ఎస్పీ సింధూ శర్మ అభినందించారు.

## విద్యార్థులు సావిత్రిబాయి అడుగుజాడల్లో నడవాలి

**సూర్య- బిక్కనూర్**



నేటి విద్యార్థులు సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలని ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు.శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సంద ర్భంగా మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని విద్యార్థులకు చెప్పారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## ఫ్లోర్ మిల్ యూనిట్‌ను పరిశీలించిన డిఆర్డిఓ పిడి సురేందర్

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని కోర్పోల్ గ్రామంలో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం క్రింద ఏర్పాటు చేసిన ఫ్లోర్ మిల్ యూనిట్ ను శుక్రవారం డిఆర్డిఓ పిడి సురేందర్ పరిశీలిం చారు.ఆయన ఫ్లోర్ మిల్ యూనిట్ నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.అనంతరం లింగంపేట్ మండల కేంద్రంలోని నాగన్న మెట్ల బావిని,డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు.వీరి వెంట ఎంపీడీవో నరేష్,ఏటీఎం చామంతుల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రవికాంత్, సీసీ స్వప్న తదితరులున్నారు.

## తోటి మిత్రురాలకు ఆర్థిక సహాయం

**సూర్య-పెద్ద కోడప్ గల్**



మండల కేంద్రానికి చెందిన గొండ అంజమణి ఆమె భర్త గోండ సురేందర్ మే నెలలో 18వ తేదీన పిట్లం మండల కేంద్రం సమీపంలో జాతీయ రహదారి పై ద్విచక్ర వాహనం అదుపుతప్పి మృతి చెందాడు. పెద్దకోడాప్ గల్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న అంజమణికి 2006-2007 సంవత్సరం తనతో పాటు చదువుకున్న ఆమె మిత్రులు 27 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మిత్రులు మాట్లాడుతూ చిన్న వయసులోనే భర్తను కోల్పోయి నలుగురు పిల్లలతో జీవనం సాగించడం భారంగా అవుతుందని తెలుసుకొని తమ వంతుగా ఆర్థిక సహాయం చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడి మల్లికార్జున్,పెద్దపులి గోపి, గొర్రె పండరి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ శు క్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకం గా కలిశారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని శాలువతో సన్మానించి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయనతో పాటు ఎల్లారెడ్డి మాజీ జడ్పీటీసీ సామెల్,వెల్లుట్ల మాజీ సర్పంచ్ గంట సాయిలు తదితరులు ఉన్నారు..

## తపస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి**



TPUS కామారెడ్డి జిల్లా శాఖ పక్షాన సావిత్రీ భాయ్ పులే జయంతి వేడుకలు ZPHS తిప్పాపూరు, బిక్నూర్ మండ లంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత ఈ దేశానికి అవసరమని, ఒక మంచి కుటుంబం లో స్త్రీ మూర్తి నేర్పిన విషయాలు మనల్ని సమాజం లో ఉన్నతం గా ఉండునట్లు చేస్తుంది. సావిత్రీబాయి పూలే ను ఆదర్శం గా తీసికొని మహిళా శక్తి గొప్పదనాన్ని ఈ సమాజాము గుర్తించాలని ఆకాంక్షిస్తూ మహిళా ఉపాధ్యాయులు , శ్రీమతి ఉమారాని, విష్ణుప్రియ, ఉషా కుమారి, నందిని, లను ఈ సందర్భంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు యాదగిరి , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమోద్ కుమార్ ,ఉపాధ్యాయులు సురేష్, అజ్జు ,మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి కుర్చీల వితరణ

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ముంబాజి పేట్ తండా అంగన్వాడీ కేంద్రానికి శు క్రవారం తండా నాయకుడు బానోత్ నరేష్ కుర్చీలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని నా స్వంత డబ్బులతో కుర్చీలను ఇవ్వడం జరిగిందన్నారు.విద్యార్థుల కోసం తండాలో గ్రంథాలయం నిర్మాణం చేయడం జరిగిందని గుర్తు చేశారు.మునుముందు విద్యార్థుల కోసం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాండ నాయకులు బన్సీలాల్, గణేష్,వేణు సింగ్,మంజ సురేందర్,పురుషోత్తం, టీచర్ అనూష బాయి,ఆయా శాంతాబాయి,ఆశ వర్కర్ సావిత్రి,కైకబాయి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య- బిక్కనూర్**



మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట ప్రతినిధి గంగల రవీందర్ ఆధ్వర్యంలో పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ప్రతినిధి కర్రోళ్ల రాజు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## పెద్ద కోడప్గల్ మండల కేంద్రంలో పురాతన శివలింగం

**సూర్య-పెద్ద కోడప్ గల్**



పెద్ద కోడప్ గల్ మండల కేంద్రం లో పురాతన శివలింగం తవ్వాకలో బయట పడింది. వివరాలలోకి వెళ్తే. మండల కేంద్రానికి చెందిన తానాజీరావు, శంకర్ గౌడ్‌లకు అనుమానం రాగా స్థానిక జనాలతో కలసి తవ్వకం చేపట్టక పురాతన శివలింగం బయట పడింది. అనంతరం శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ విషయం పరిసర ప్రాంతాలలో పాకడంతో జనాలు పెద్ద ఎత్తున చేరుకొని సందర్శిస్తూ దర్శనం చేస్తున్నారు. స్థానిక ప్రజలు మా కాలనీ శివలింగం ఉండటం మా పూర్వ జన్మ సుకుతమని గ్రామ ప్రజల సహకారం తో గుడి ఏర్పాటు చేస్తాం అని పేర్కొన్నారు

## టోల్ ప్లాజా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివార్లోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవా లని, గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దుబాసి మాణిక్యం పోలీసులను కోరారు. శు క్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా అదనపు కలెక్టర్ సిసిపై బుధవారం అర్ధరాత్రి టోల్ ప్లాజా సిబ్బంది దాడి చేయడం సిగ్గు చేటన్నారు. టోల్ ప్లాజా వద్ద నిత్యం వాహనదారులపై సిబ్బంది దాడులకు పాల్పడుతున్నారని, తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని, అత్యవసర పరిస్థితుల్లో వెళ్లే వాహనదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి టోల్ ప్లాజా యజమాన్యం విధుల నుండి తొలగించాలని, దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్

**సూర్య బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని మహా త్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠ శాలను సబ్ కలెక్టర్ కిరణ్మయి శుక్ర వారం రోజు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతు న్నటువంటి భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందిచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ కు తెలిపారు అనంతరం పాఠశాల పరిసరాలను మరియు వంటగదిని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు.ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్కూరు తాహసిల్దార్ లతా, మండల విద్యాధికారి వెంకన్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవాల్లలో భాగంగా స్కూల్ విద్యార్థులకు అవగాహన

**సూర్య కామారెడ్డి**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్బంగా తేదీ 03-01-2025 శు క్రవారం రోజున విద్యా నికేతన్ స్కూల్‌లో రోడ్డు భద్రతపై 850 మంది విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది . ఇట్టి అవగాహన కార్యక్రమములో జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి తో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారి, నాగలక్ష్మి,సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

## - రాష్ట్ర మహిళ ఉపాధ్యాయ దినోత్సవం

**సూర్య కమ్మర్ పల్లి**




పురుషాధిక్య సమాజంలో మహిళలను ఆనాడు విద్యకు దూరంగా వుంచారని, అలాంటి సమయంలో సావిత్రి బాయి పూలె ప్రత్యేక, పాఠశాలను ఏర్పాటు చేసిందని కమ్మరపల్లి మండల విద్యాశాఖ అధికారి ఆంధ్రయ్య అన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా  టీచర్స్ డే గా ప్రకటించింది. ఈ నేపథ్యంలో హాసకొత్తూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ ఆంధ్రయ పంచాయతీ సెక్రటరీ నరసయ్య ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారులు, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసినా అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలు జయంతి మరియు పిడి మాధురిలను పాఠశాలలో శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆంధ్రయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినిలు ఉన్నత విద్యావంతులుగా తయారు కావాలని, నివసించే ఇంటి చుట్టుపక్కల ఉన్న నిరక్షరాశులను గుర్తించి చదువు నేర్పాలని అన్నారు. అందరూ విద్యావంతులు అయినప్పుడే మోసాలు తగ్గుతాయని, తల్లి విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం పరోక్షంగా గ్రామం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో  పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు. అంతేకాకుండా కమ్మర్ పల్లి మండలంలోని అన్ని గ్రామంలోని పాఠశాలలో మరియు అంబేద్కర్ సంఘాల ప్రతి ఒక్కరు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్ణయించుకున్నారు. ఆమె దేశానికి చేసిన సేవలను,త్యాగ పోరాటాలను స్మరించుకోవడం జరిగింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

**సూర్య కామారెడ్డి**



భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రలో చెరగని స్థానాన్ని సంపాదించినటువంటి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డిలో ఘనంగా వేడుకలను నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళ అన్ని రంగాలలో ముందంజలో ఉన్నదని సావిత్రిబాయి పూలే యొక్క ఆశయాలను దృష్టిలో ఉంచుకొని  మహిళా  అధ్యాపకులు అందరూ తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ పేద అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులను చక్కటి మార్గదర్శనం చేయాలని సూచించారు వక్తలందరూ సావిత్రిబాయి పూలే యొక్క గొప్పతనాన్ని ఒక ఉపాధ్యాయునిగా సామాజిక ఉద్యమకారిణిగా సంఘసంస్కర్తగా వారు చేసినటువంటి కృషిని కొనియాడారు. తదనంతరం మహిళ అధ్యాపకులు అందరికీ శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ శ్రీ వల్లి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిష్టయ్య,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వప్రసాద్, పరీక్షల అదనపు నియంత్రణాధికారి మానస, హిందీ అధ్యాపకులు డాక్టర్ జి శ్రీనివాస్, డాక్టర్ రాజ్ గంభీరావు, ఫర్హీన్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీ కూలీల వంట వార్పు
## న్యాయమైన  డిమాండ్ల సాధన కోసం సమ్మె

**సూర్య ఆర్మూర్**



తాము ఎదుర్కొంటున్న న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సివిల్ సప్లై హమాలీ కూలీలు సమ్మె బాట పట్టారు. దీనిలో భాగంగా కార్మికులు శుక్రవారం వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఆరెపల్లి సాయిలు మాట్లాడుతూ 2024 సంవత్సరం హమాలీలు చేసిన సమయం ఫలితంగా క్వింటాలకు 26 రూపాయల ఉన్న రేట్లు 29 రూపాయలకు పెంచుతూ జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. జీవో అమల్లోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ పెంచిన రేట్లను అమలు చేయడం లేదని ఆరోపించారు. వెంటనే పెంచిన రేట్లను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా, సోమా శ్రీను, నరేష్, కిష్టయ్య, ఫిరోజ్, రహీం, రాజేందర్, శ్రీకాంత్, మల్లయ్య, పరశురాం పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య నవీపేట్**



మండలంలోని నాగేపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రెడ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించిన అనంతరం  వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక భాగవతలను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ శాప పండరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పండరి మాట్లాడుతూ.. విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి వివరిస్తూ మాదకద్రవ్యాలు, మత్తు పానీయాల వల్ల యువత జీవితం చిత్తవుతుందని గంజాయి, సిగరెట్టు, గుట్కా, కొక్కైన వంటి మత్తు పదార్థాల వల్ల ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చివరకు వాటి వల్ల మన ప్రాణాలు పోయే ప్రమాదం కూడా ఉందని తెలియజేశారు. మనపై ఎన్నో ఆశలు పెట్టుకొని కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర, వర్కింగ్ చైర్మన్ మహేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రామ సంఘం వివోల్‌లకు శిక్షణ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల సమైక్య కార్యాలయంలో శుక్రవారం గ్రామ సంఘం వివోల్ లకూ బైల (ఉపనిధుల) పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది 1995 చట్టం ప్రకారం ఏర్పడిన సంఘాల యొక్క బైలా  పైన శిక్షణ ఇవ్వడం జరిగింది గ్రామ సంఘం మహాసభ  కార్యవర్గ సభ్యుల  పదాదికరులకారు లా ఎంపిక ప్రక్రియను గురించి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఏపిఎం సాయిలు.సీసీలు సాయిలు. శ్రీనివాస్. రమేష్. బాబయ్య.స్వామి. గ్రామ సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు...

## మైనారిటీ గురుకుల పాఠశాల తనిఖీ చేసిన ఎంపిడిఓ

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలను శుక్రవారం ఎల్లారెడ్డి ఎంపీడీవో అతినారపు ప్రకాష్ తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను డార్మెటరీని, మరుగుదొడ్లను పరిశీలించారు అనంతరం. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.  మెనూ ప్రకారం భోజనం, గుడ్లు, చికెన్, పండ్లు,ఇతర స్నాక్స్ ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లో కూరగాయలు, పప్పులు, ఇతర ఆహార పదార్థాలు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ  కార్యక్రమంలో  ప్రిన్స్ పాల్ మహమ్మద్ రఫత్, ఎస్ ఎల్ సి బాలరాజు, ప్రవీణ్ కుమార్, మంజూరు, ఖాజా, సంతోష్ ,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి

**సూర్య మోర్తాడ్**



భారతదేశంలో స్త్రీ విద్య విప్లవాన్ని ప్రారంభించిన యోధురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సంఘం నాయకులు రాజారాం మాట్లాడుతూ స్త్రీల సాధికారిక బాటలు వేశారన్నారు. స్త్రీలు విద్యతోపాటు సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక రంగాల్లో అద్వితీయ పాత్ర పోషించారన్నారు. స్త్రీ విద్యపై ప్రప్రదమంగా గల మెత్తిన ఉద్యమకారిని ఆదర్శ ఉపాధ్యాయురాలు అని అన్నారు. పితృస్వామ్యానికి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి పూలే స్ఫూర్తి మనకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కు ముత్తెన్న, మామిడి రవి, మామిడి రాజు, అంగులీమాల, ఉమేష్ మహారాజ్, అవినాష్, డి. సంజయ్, బి. మహేందర్, ప్రణయ్, మామిడి రాజేశ్వర్, మామిడి గంగాధర్, గంగారాం, కన్నయ్య, మోహిత్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## చర్చిపై దాడి విషయంలో 9 మందిఅరెస్ట్

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో ప్రార్థనల కొరకు నూతనంగా నిర్మించిన చర్చి రేకుల షెడ్యూల్ పై ఇష్టం వచ్చినట్లు రాతలు,చర్చినిధ్వంసం చేసిన కేసులో దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. త్వరితగతిన కేసును పరిష్కరించి దేవునిపల్లి సిఐ రామన్, ఎస్సై దేవనపల్లి రాజు ఆధ్వర్యంలోత్వరతగతిన కేసును చేదించి 9 మంది నేరస్తులను అరెస్టు  చేశారు. ఇక ముందు ఎవరైనా ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య రెంజల్**

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని సాటాపూర్ శివారులో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. సంబంధిత అధికారులకు అప్పగించనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య ఆర్మూర్**



మహిళల హక్కుల కోసం పోరాడి సాధించిన  సావిత్రిబాయి పూలే సేవలను పలువురు కొనియాడారు. అలాగే విద్యారంగంలో సాధించిన ప్రగతి వెలుగు మయమైందని అన్నారు. ఆమె జీవితం అనేక మహిళలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్, బిజెపి నాయకుడు నరసింహంనాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇస్సాపల్లి జడ్పిహెచ్ఎస్ మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాజగంగరం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆదర్శంగా నిలిచిన సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న అరుంధతి అర్పితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్, చెన్నయ్య, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రాము, కృష్ణ చైతన్య, రాజేష్, పుష్ప, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## సర్వ సమాజ్ అధ్యక్షునిగా కొట్టాల సుమన్

**సూర్య ఆర్మూర్**



ఆర్మూర్ సర్వ సమాజ్ అధ్యక్షునిగా కొట్టాల మోహన్ నియమితులయ్యారు. గత ఏడాది అధ్యక్షునిగా కొనసాగిన ఆకుల రాజు పదవి కాలం ముగియడం తో నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. శుక్రవారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ సర్వ సమాజ్ ప్రజాప్రతినిధులకు ప్రతి రూపమని అన్నారు. ఎక్కడ అవినీతి జరిగిన వెంటనే సర్వ సమాజ్ స్పందించాలని పార్టీలకతీతంగా వ్యవహరించాలని సూచించారు. సర్వ సమాజ్ అభివృద్ధి విషయంలో ఎప్పుడు వచ్చిన సహకరిస్తానని హామీ ఇచ్చారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కొట్టాల సుమన్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రాజంపేటలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామంలోని కేజీబీవీ మండల పరిషత్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు సన్మానించడం జరిగినది అలాగే ఘనంగా నివాళులర్పించారు అందులో భాగంగా కేజీబీవీ నందుకొత్త  డైట్ మెనూ ప్రకారం భోజన వసతి పరిశీలించినది అలాగేశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి అపర్ణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కొట్టాల రఘురాం పాఠశాల సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది పాల్గొనడం జరిగింది...

# అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని మౌలాన్ కేడ్ గ్రామం లో సావిత్రి బాయి పులే జయంతిని పాఠశాల లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘా కార్యదర్శి కుసుల కంటి సాయిలు మాట్లాడుతూ చైతన్యానికి చదువుల తల్లి, సావిత్రిబాయి పూలే ప్రముఖ సంఘ సేవకురాలు దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని అన్నారు ఆమె ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు, సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాలలో, ప్రధానోపాధ్యాయుడు బేల .



సాయికిరణ్ మాట్లాడుతూ ఈ దేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా గుర్తించి దేశవ్యాప్తంగా జయంతిని జరుపుకుంటున్నాం చాలా ఆనందకరమని ఆయన తెలిపారు, అనంతరం అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అట్కరిబబ్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం "మహిళా ఉపాధ్యాయు దినోత్సవం" సందర్భంగా సావిత్రిబాయి తల్లి జయంతి ని అధికారికంగా ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు,అనంతరం , పాఠశాల ఉపాధ్యాయి ని , హేమలత, అంగన్ వాడి టీచర్ మంజుల, అంగన్వాడి ఆయా ను, శాలులతో సత్కరించారు, అనంతరం జీ.ప్రకాష్ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం సలదారుడు హనుమంతు, ప్రచార రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించాలి

**-విద్యాధికారి షౌకత్ అలీ**

**సూర్య, లింగంపేట్**



విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించాలని లింగంపేట్ మండల విద్యాధికారి షౌకత్ అలీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోధన,భోజనం అందించాలని తెలిపారు.కస్తూర్బా వసతి గృహం లో రాత్రి వేళల్లో భద్రత చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎస్సీ వసతి గృహంలో కిచెన్ స్టోర్,సోలార్ వేడి నీటిని యూనిట్ ను ఆయన పరిశీలించారు.విద్యార్థులకు ప్రభుత్వం అందించిన దుప్పట్లు స్వెటర్, క్యాప్ లను ధరించి చలి నుండి కాపాడు కోవాలన్నారు.పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఇంగ్లీష్ డిక్షనరీ ఉపయోగించు కొవాలని విద్యార్థులకు సూచించారు.టాయిలెట్ రూములు ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచాలని హాస్టల్ సిబ్బందికి సూచించి పలు రికార్డులు పరిశీలించారు.

## బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ మన్నె ప్రభాకర్

**విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి.**

**విద్యార్థినిలతో కలిసి భోజనం చేసిన ఆర్డిఓ మన్నె ప్రభాకర్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో ఉన్న రికార్డులను తనిఖీ చేసి వసతి గృహ పరిసరాలను వంటగది లో ఉన్న వంట సరుకులను పరిశీలించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు ప్రభుత్వ అందిస్తున్న మెనూ పాటించాలని వార్డెన్ శారద కు పలు సూచనలు ఇచ్చారు, వసతి గృహ విద్యార్థినులను తో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు . ఆయనతోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఆర్డిఓ మన్నె ప్రభాకర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన టిఎన్జీవో నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆర్డిఓ కార్యాలయానికి శుక్రవారం టీఎన్జీవోస్ యూనిట్ అధ్యక్షులు లచ్చి గారి మహిపాల్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, మన్నె ప్రభాకర్ ను ఏ టి ఓ సురేష్, గార్లకు మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర 2025 శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వాడికి ప్రభాకర్ తో కాసేపు ముచ్చటించారుఈ కార్యక్రమంలో టీఎన్జీవో ఎల్లారెడ్డి, కార్యదర్శి వి. చరణ్, కోశాధికారి యు.రవీందర్, వైస్ ప్రెసిడెంట్- జి.రాజా గౌడ్, వైస్ ప్రెసిడెంట్- జై.శ్రీకాంత్ , ముఖిద్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య రెంజల్**



బాలికలకు, మహిళలకు విద్యా బోధన చేసినటువంటి మహా నాయకురాలు సావిత్రిబాయి పూలే నేనని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య అన్నారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించి, ఈ సందర్భంగా మాట్లాడుతూ... బాలికలకు మహిళలకు విద్యాబోధన చేసినటువంటి మహాన యకురాలు సావిత్రిబాయి పూలేనని అన్నారు. కులమత విభేదాలు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీల విముక్తి సాధ్యమవుతుందని జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచి, బాలికలకు, మహిళలకు విద్య బోధన కొరకు పాఠశాలను ఏర్పాటు చేశారని అన్నారు. మహిళల హక్కుల కోసం పోరాటం, సామాజిక బాధ్యతని దంపతులు విశ్వసించారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోశెట్టి, గంగాధర్, శ్రీనివాస్, రాజు, పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థులు ఉన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

**సూర్య రెంజల్**



మండలంలోని మౌలాలి తండా పాఠశా లను మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్ తనిఖీ చేశారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థుల హాజ రు శాతాన్ని ,రికార్డులను తనిఖీ చేశారు. చదువుతున్న విద్యార్థులకు విద్యాబోధన పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందిస్తున్న ఆహారాన్ని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యాంశాల పై ప్రశ్నను అడగగా తెలిపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఆయన వెంట సూపర్డెంట్ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు బాలకృష్ణ, విద్యార్థులు ఉన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మహిళా ఉపాధ్యా యులకు ఘనంగా సన్మానం చేపట్టారు. శుక్రవారం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని, మహిళా ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా ఉపాధ్యాయ మణులందరికీ పూలమాల, శాలవతో ఘనంగా సన్మానం చేపట్టారు. మహిళలకు విద్యాబోధన అవసరమని నినాదంతో జ్యోతిరావు పూలే ఆచరణతో సావిత్రిబాయి పూలే ముందడుగు వేసి మహిళలకు విద్యాబోధన చేసిన మొదటి ఉపాధ్యాయురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, పాఠశాల ఉపాధ్యాయలు ఆనంద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుక

**సూర్య మాక్లూర్**



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.మండలంలోని దాస్ నగర్ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలలో భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని "మహిళ ఉపాధ్యాయ దినోత్సవం' 'కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దాత్రిక వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్బంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు.ఈ సందర్బంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ వేడుకలో వైస్ ప్రిన్సిపాల్ సరిత,అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య - నవిపేట్**



మండలంలోని బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ తన నివాసంలో బినోల పాలకవర్గ సభ్యులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. సంఘ అధ్యక్షుడు మగ్గరి హన్మండ్లు పాలకవర్గ సభ్యులతో కలిసి లింగాపూర్, నాళేశ్వర్ గ్రామాలలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎరువుల గిడ్డంగిల ప్రారంభనికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత లను ఆహ్వానించారు. బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులైన 127 మంది రైతులకు సాంకేతిక కారణాల వల్ల 2 లక్షల లోపు 2 లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ జరగలేదు కావున రుణమాఫీ తొందరగా జరిగే విధంగా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగిటి రాంచందర్, కాజా ఆశమోద్దిన్, విజయ్, అంజా గౌడ్, ప్రదీప్ రావు, బాల్ చందర్, రమణారావు, నవీన్ రావు, గంగాధర్, సంపూర్ణ, శ్రీనివాస్, సీఈవో రమేష్ పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం

**సూర్య ఎల్లారెడ్డి**



మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫత్ , ఉపాధ్యాయులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉపాధ్యాయిని లకు శాలువాల తో సత్కరించి పూల బొకే లను అందించారు అనంతరం ప్రిన్సిపాల్ రఫత్ మాట్లాడుతూ విద్యార్థులకు సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ సి బాలరాజ్, ఉపాధ్యాయులు మంజుర్ ఖాన్ , ప్రవీణ్ కుమార్, ఖాజా,నాగరాజు, దత్తాత్రేయ, నవీన్ కుమార్, శివ ప్రసాద్, ఫర్హాన , రిజ్వన, శ్రీదేవి, అనురాధ, బాలమనీ,సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.